# 4

# సంఖ్యాకాండము: అరణ్యంలో జనాభా లెక్కల రిపోర్టు

**చదువవలసిన అధ్యాయాలు:** 1, 3, 6, 9–11, 13, 14, 16, 17, 20–27, 30–33, 35.

**శీర్షిక**

"సంఖ్యాకాండము" అనే ఈ గ్రంథంలో యుద్ధము చేయగల వయస్సున్న జనాభా సంఖ్య లెక్క వేయబడింది (అధ్యాయం 1) సీనాయిని వదలి వాగ్దాన భూమికి వెళ్లబోతున్న వారి సంఖ్య. రెండవది (26 అధ్యాయంలో) 38 సంవత్సరాలకు తరువాత తదుపరి తరము కనానుకు వెళ్లుటకు సిద్ధపడినప్పుడు.

**పూర్వ చరిత్ర**

ఈ గ్రంథమునకు లేఖకుడు మోషే (1:1, 33:2ను గమనించు). అరణ్య ప్రయాణము ముగింపు సమయంలో యిది వ్రాయబడింది. చర్యలో, ఈ రచన నిర్గమకాండాన్ని వెంబడిస్తుంది; చట్టాలలో, యిది లేవీయకాండాన్ని అనుసరిస్తుంది.

దేవుని ఎలా సమీపించాలి ఆదేశాలనుపొంది, జనులు వాగ్దాన భూమిలోనికి వెళ్ల సిద్ధమైయున్నారు. వారు సీనాయిని విడిచి ఉత్తర దిశగా కనానువైపుకు మళ్లారు. పోల్చి చూస్తే అది దగ్గరి దారి. వారు దక్షిణ హద్దుకు సమీపంగా వచ్చినప్పుడు, దేశాన్ని సర్వే చేయడానికి గూఢాచారులను పంపారు. నిరాశాజనకమైన రిపోర్టు తెచ్చిన పదిమంది వేగులవారిని జనులు నమ్మారు, అవిశ్వాసము అనే పాపంతో వారు అరణ్యంలో ఆది తరంవారు నశించేవరకు సంచరించారు. ఈ సంచారములు 38 సంవత్సరాలు జరిగాయి (సంఖ్యాకాండము 1:1; ద్వితీయోపదేశకాండము 1:13).

ఈ పుస్తక సారాంశాన్ని "లెక్కించుట," "హత్య చేయుట" అనే మాటలు తెలుపుతాయి.

**అవుట్‌లైన్** (చట్టాలు వేరుగా సూచించబడ్డాయి)

I. సీనాయిని విడిచిపెట్టడానికి సిద్ధపడుతున్నారు.

A. మొదటి జనాభా లెక్కలు (1).

B. ప్రయాణం చేయడానికి శిఖరాన్ని క్రమపరచడం (2–4).

C. *పవిత్రత మరియు నజీరు వ్రతాన్ని గూర్చిన చట్టాలు (5, 6).*

D. ప్రతి గోత్రముచే అర్పింపబడిన బలులు (7).

E. *లేవీయులకు సంబంధించిన చట్టాలు (8).*
F. పస్కా ఆచరింపబడింది; మేఘము త్రోవ చూపుతుంది (9).
G. సూచన బూరలు (10:1-10).

II. 40 దినాల ప్రయాణం 40 సంవత్సరాలు పట్టింది.
A. వాగ్దాన భూమికి మొదటి ప్రయాణం.
1. ఆ భూమికి బయలువెళ్లుట (10:11-36).
2. మార్గములో; సణుగుడు (11, 12).
3. వాగ్దాన భూమికి దక్షిణపు కొన, పదిమంది గూఢాచారులు (13).
4. 40 సంవత్సరాలు అరణ్యంలో సంచరించ గతిపట్టింది (14).
B. సంచారము (కొద్ది సమాచారం యివ్వబడింది).
1. *కొన్ని అర్పణలకు సంబంధించిన చట్టాలు;* ఒకడు రాళ్లతో కొట్టబడ్డాడు (15).
2. కోరహు మరియు యితరుల తిరుగుబాటు (16, 17).
3. *అర్పణలకు సంబంధించిన చట్టాలు (18).*
4. పవిత్ర జలము (19).
C. వాగ్దాన భూమికి చివరి ప్రయాణం.
1. కాదెషునుండి బయలుదేరడం; మోషే పాపము (20).
2. మార్గములో; సణుగుడు (21).
3. వాగ్దాన భూమిలో తూర్పు తీరానికి చేరుకొనడం (22:1).

III. కనానులో ప్రవేశింప సిద్ధపడ్డారు.
A. బాలాకు, బిలాములనుండి వ్యతిరేకత (22:2-25:18).
B. రెండవ జనాభా లెక్కలు (26).
C. వారసత్వపు సమస్య; యెహోషువ ఏర్పరచబడ్డాడు (27).
D. *ఆయా దినాల్లోని అర్పణలను గూర్చిన చట్టాలు, వ్రతాలు (28-30).*
E. మిద్యానీయులకు విరోధంగా యుద్ధం (31).
F. యొర్దాను నదికి తూర్పువైపున రెండున్నర గోత్రాలు నిలిచిపోయే నిర్ణయం (32).
G. అరణ్య ప్రయాణముల సంగ్రహం (33).
H. కనానులో ప్రవేశించిన తరువాత వారసత్వాన్ని గూర్చిన శాసనాలు (34-36).

**సంఖ్యాకాండములోనుండి పాఠాలు**

1 కొరింథీయులకు 10లో పౌలు బలమైన వాదం చేశాడు. అతడు అరణ్య ప్రయాణాలను గూర్చి తెలిపి, ఒక్కసారి ఎంతమంది దేవుని పిల్లలు చనిపోయారో చూపి,

యిలా అన్నాడు, "తాను నిలుచుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను" (12 వ.). దేవుని బిడ్డ పడిపోవచ్చు. సంఖ్యాకాండము 1లోని ఆరు లక్షల యుద్ధవీరులైన యవ్వనులలో, యెహోషువ, కాలేబు అనే యిద్దరు మాత్రమే వాగ్దాన భూమిలో ప్రవేశించారు!

క్రైస్తవులను హెచ్చరించడానికి హెబ్రీ రచయిత ఇశ్రాయేలీయులను ఉదాహరణగా చూపాడు (హెబ్రీయులకు 3:7–4:12). అవిధేయతవలన వారు పడిపోయారని అతడన్నాడు (3:11), వారి అవిశ్వాసము యొక్క లక్షణము (3:12). ఇశ్రాయేలీయుల యొక్క అవిశ్వాసము ఎక్కువ విదితంగా వారి *సణుగుడే*. ఈ పాపం విషయంలో మనం దోషులమా?

6:24–26 ఆశీర్వాదమువంటి జ్ఞాపకం ఉంచుకొనవలసిన లేఖన భాగాలు అనేకం సంఖ్యాకాండములో ఉన్నాయి. ఏదియెలాగున్నా, పాత నిబంధనలోని ప్రతిదీ (1) మనుష్యులను క్రీస్తు వద్దకు నడిపించడానికి లేక (2) ఆయనకొరకు మనస్సులను సిద్ధపరచడానికి. ఇత్తడి సర్పానికిని, యేసు సిలువపై ఉండడానికిని పోలికను గుర్తించు (సంఖ్యాకాండము 21:8, 9; యోహాను 3:14, 15).

---

## అరణ్యములో సర్పము (సంఖ్యాకాండము 21:4-9)

పాత నిబంధనలో, అనేక "సాదృశ్యములు" లేక క్రీస్తు యొక్క సింబల్స్ ఉన్నాయి. క్రీస్తు ఒక్కటి మాత్రమే వ్యక్తిగతంగా తనకు వర్తింపజేసికొన్నారు: అరణ్యంలో సర్పం (యోహాను 3:14–17; సంఖ్యాకాండము 21:4–9). పాత నిబంధన కథకును, క్రొత్త నిబంధన వర్తింపుకును సమాంతరంగా పోలికను చూద్దాం.

I. జనులు పాపం చేసి శిక్షింపబడ్డారు (21:4–6).
  A. ఇశ్రాయేలీయులు పాపం చేశారు.
    1. పాపము: ఇశ్రాయేలీయులు 40 సంవత్సరాలు సంచరించారు యిప్పుడు మరల వెళ్లవలసియుంది. ఎడారిలో ఎండాకాలమందు (33 మరియు 20 అధ్యాయాలు పోల్చు), వారు "ఎర్ర సముద్ర మార్గాన" పయనిస్తున్నారు, అది నిర్జన మైదానం. ఎదోమీయులను బట్టి, వారు వాగ్దాన భూమికి దూరంగా తొలిగిపోతున్నారు, దానివైపు కాదు. వారు నిరాశ చెందారు (4 వ.), సణిగారు (5 వ.).
    2. శిక్ష: భయంకరమైన సర్పాలు రోగ మరణాలను శిబిరమంతా నింపాయి (6 వ.).
  B. నేడు, మనం పాపం చేసి శిక్ష క్రింద ఉన్నాం.
    1. అందరు పాపము చేశారు (రోమా 3:23). సర్పం దీన్ని ఆరంభించింది (ఆదికాండము 3; ప్రకటన 12:9.) రోమా 6:23

శిక్షావిధిని గూర్చి చెప్తుతుంది.

2. ఇశ్రాయేలీయులవలె, దేవుడు ఎవరు? ఆయన మనకొరకు ఏమి చేశారు? అనేదాన్ని *అభినందించడంలో* తరచుగా మనం తప్పిపోయాం!

II. రక్షణ మార్గాన్ని దేవుడు ఏర్పాటు చేశాడు (21:7, 8).

A. తప్పించుకొనే మార్గాన్ని దేవుడే ఏర్పాటు చేశాడు. ప్రజలు చేయలేకపోయారు; మోషేవలన కాలేదు; దేవుడు మాత్రమే చేయగలడు.

1. మోషేవైపుకు జనులు తిరిగారు (7 వ.). తమ పక్షంగా మనవి చేయుమని ఇశ్రాయేలీయులు అడిగింది ఈ ఒక్కసారే. వారు తమ పాపాన్ని గ్రహించారు, మరియు మోషే వారికొరకు ప్రార్థించాడు.

2. "తాపకరమైన సర్పమువంటి ప్రతిమను సిద్ధపరచి ఒక స్తంభంమీద దాన్ని నిలబెట్టమని" దేవుడు ఆజ్ఞాపించాడు (8 వ.). "స్తంభం మీద" అన్నది నిజానికి "ఒక ఎత్తయిన, నిర్ధారించిన దానిమీద" అన్న అర్థాన్నిస్తుంది. "భయంకరమైన సర్పం" లేక "ఇత్తడి సర్పంను" చేసారు (9 వ.).

ఎ. అది కొందరికి వెర్రిగా ఉండియుండవచ్చు, కాని అది దేవుడు చెప్పింది (యెషయా 55:8, 9)!

బి. దేవుని పథకం ఒక్కటి మాత్రమే తప్పించుకునే మార్గం.

B. తమ పాపస్థితిని ఎదుర్కొనడానికి యిష్టపడినవారికి నేడు దేవుడు ఒక రక్షణ సంకల్పాన్ని ప్రసాదించాడు.

1. ఆ మార్గాన్ని నేను ఏర్పాటు చేయలేను నీవు కూడ చేయలేవు (యిర్మీయా 10:23; సామెతలు 14:12). దేవుడు మాత్రమే చేయగలడు. దానికి ఒకే మార్గముంది (యోహాను 14:6).

2. దేవుని ఏర్పాటేమి? యేసు సిలువపై ఎత్తబడడం (యోహాను 3:14-17; 12:32; రోమా 5:8-10)!

ఎ. శక్తివంతమైన సమాంతరం.

(1) ఇశ్రాయేలీయులు సర్పములచే కరవబడ్డారు, సర్పపు ప్రతిమ స్తంభంమీద నిలబెట్టబడింది.

(2) పాపం మనలను లయపరచుతుంది. సిలువపై క్రీస్తు మనకొరకు పాపముగా చేయబడ్డారు (2 కొరింథీయులకు 5:21).

బి. ఇది కొందరికి వెర్రిగా కనిపిస్తుంది (1 కొరింథీయులకు 1:18), కాని అది రక్షణకు దేవుడు చేసిన మార్గం. అతని ఒకే ఒక మార్గం (అపొస్తలుల కార్యములు 4:12).

III. దేవుని మార్గం సరిసమానమైనది (21:8, 9).

A. సర్పం కాటునుండి దేవుని ఉపశమన మార్గం అందరికీ సహజంగా రక్షణ నివ్వలేదు. కరచినవాళ్ళు కాటు మానడానికి ఏదో ఒకటి చేయవలసి వచ్చింది.

1. సర్పం వంక చూడడం ద్వారా వారు తమ విశ్వాసాన్ని ప్రదర్శించవలసి వచ్చింది (8 వ.).
2. వాళ్ళు అలా చేసాక వాళ్ళకు ఉపశమనం కలిగింది (9 వ.).

B. యేసు అందరికోసం మరణించాడు (యోహాను 3:16), కాని అందరూ రక్షింపబడలేదు (మత్తయి 7:13, 14). మనకు దేవుడు చేసినదానికి మనం *సరిగా నడచుకోవాలి.*

1. రక్షణను మనం *సంపాదించలేం* (ఎఫెసీయులకు 2:8, 9), కాని మనం తల వంచాలి (మత్తయి 7:21).
2. రక్తం ద్వారా రక్షణను పొందడానికి *విశ్వాసము, బాప్తిస్మము* కావాలని యేసు చెప్పారు (మార్కు 16:16).

ఎ. రక్తము/బాప్తిస్మముల సంబంధాన్ని గుర్తించాలి (మత్తయి 26:28 మరియు అపొస్తలుల కార్యములు 2:38; ప్రకటన 1:5 మరియు అపొస్తలుల కార్యములు 22:16; హెబ్రీయులకు 9:14 మరియు 1 పేతురు 3:21).

బి. ఈ రెండు లేఖనాల మధ్య వ్యతిరేకత లేదు. మనలను రక్షించునది ఏది (రక్తము) అని కొన్ని లేఖనాలు తెలుపుతుండగా; రెండవ గుంపు లేఖనాలు ఎప్పుడు (బాప్తిస్మమప్పుడు) అని మనకు చెప్పుతున్నాయి.

IV. వర్తింపజేసికోలేకపోయే అవకాశముంది.

A. వచనం 9లో సర్పం కరిచినప్పుడు, సర్పపు ప్రతిమను చూస్తే, అతడు బాగుపడ్డాడు. ఒకనికి కరచినా, ఆ ప్రతిమవైపు చూడకుంటే, వాడు *బాగుపడలేదు.*

1. దేవుని ఏర్పాటును ఉపయోగించుకొనుటలో కొందరు తప్పిపోయి ఉండవచ్చు – అది అవిశ్వాసమువలన కావచ్చు, పట్టింపులేకపోవడంవలన కావచ్చు, లేదా వారు ఎక్కువసేపు జాగుచేసినందున కావచ్చు.
2. మనకు నిశ్చయంగా తెలుసు: *సద్వినియోగం* చేసికోని అవకాశం ఉంది; దేవుడు తన దీవెనలను ఎవనిమీదను *బలవంతముగా* యివ్వడు. ఒకవేళ ఎవడైనా బాగుపడకుంటే, అది వాని తప్పే అయ్యుంటుంది గాని, దేవునిదైయుండదు.

B. నేడును, క్రీస్తు సిలువ ద్వారా రక్షణ అనే దేవుని ఏర్పాటును

సద్వినియోగం చేసుకోకపోయే అవకాశముంది.

1. సద్వినియోగం చేసికొన్నవారి విషయంలో కృతజ్ఞులం: పెంతెకొస్తున 3000 మంది (అపొస్తలుల కార్యములు 2:36-38, 41), వగైరాలు.
2. కొందరు ఉపయోగించుకోలేదు (అపొస్తలుల కార్యములు 24:25; 26:28).

ముగింపు

మనం నశించిపోయినట్టయితే, మనలను మనం తప్ప వేరెవ్వరిని నిందించ వల్లపడదు!